సంస్కార్ ది లైఫ్ స్కూల్‌లో దీపావళి వేడుకలు



వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

ఎర్రగడ్డ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఎర్రగడ్డలోని సంస్కార్ ది లైఫ్ స్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి, టపాసులు కాల్చి సందడి చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఫౌండర్ సీఈవో ఏ.మోహనవంశీ మాట్లాడుతూ.. స్కూల్ విద్యార్థులకు తెలుగు సాంప్రదాయాలు, పండుగల ప్రాధాన్యతలను తెలియజేసేందుకు ప్రతి పండుగను స్కూల్లో నిర్వహిస్తున్నామన్నారు.



వేడుకలకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆహ్వానిస్తున్న నిర్వాహకులతో కార్పొరేటర్ విజయారెడ్డి

రేపు ఖైరతాబాద్‌లో సదర్ ఉత్సవాలు

ఖైరతాబాద్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): నవయుగ యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఖైరతాబాద్ గణపతి చౌరస్తాలో సదర్ ఉత్సవాలు జరగనున్నాయని నిర్వాహకులు చౌదరి యాదయ్య యాదవ్ తెలిపారు. బుధవారం మహాకాళి దేవాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో యాదయ్య యాదవ్, కుటుంబీకులు రాజు యాదవ్, మహేష్ యాదవ్, మధుకర్ యాదవ్, మల్లికార్జున్ యాదవ్, ప్రసాద్ యాదవ్, మనోజ్ యాదవ్ మాట్లాడారు. ఉత్సవాలకు వచ్చే వారికోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

వివాదాస్పద స్థలంలో ఆక్రమణల తొలగింపు

బంజారాహిల్స్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కోర్టు వివాదంలో ఉన్న స్థలంలోకి కొందరు అక్రమంగా ప్రవేశించి బ్లూ షీట్స్ ఏర్పాటు చేయగా జీహెచ్‌ఎంసీ అధికారులు తొలగించారు. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 2లోని సాగర్ సొసైటీలో 1800 గజాల స్థలం విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ కుటుంబ సభ్యులకు, ప్రభుత్వం మధ్య కోర్టులో వివాదం నడుస్తోంది. ఈ క్రమంలో పక్కనే ఉన్న ఉమెన్స్ కో ఆపరేటివ్ సొసైటీ స్థలాన్ని తమకు అమ్మిందంటూ నాలుగు రోజుల క్రితం కొందరు రేకులతో వాల్ ఏర్పాటుచేశారు. సమాచారం అందుకున్న జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది బుధవారం వాటిని తీసివేశారు.

కుటుంబ సర్వేపై సిబ్బందికి శిక్షణ

యూసుఫ్‌గూడ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించేందుకు అధికారులు సమాయత్తం అవుతున్నారు. ఈ మేరకు యూసుఫ్‌గూడ ప్రథమ పటాలంలోని మంజీరా గెస్ట్‌హౌస్‌లో జీహెచ్‌ఎంసీ యూసుఫ్‌గూడ సర్కిల్-19 డీఎంసీ జకియా సుల్తానా ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్వే చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజ్‌కుమార్, డీపీఓ వెంకట్ కిషన్‌రావు, డీఈలు రాజ్‌కుమార్, భానుచందర్ పాల్గొన్నారు.

హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో పలువురి ఉద్యోగ విరమణ


పదవీవిరమణ పొందిన వారిని సత్కరించిన సీపీ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో బుధవారం పదవీవిరమణ పొందిన 15 మంది ఉద్యోగులను సీపీ సీవీ ఆనంద్ ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ అడ్మిన్ పరిమళ హనా నూతన్, చీఫ్ అడ్మిన్ అధికారి శ్రీనివాస్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎన్.శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

పింక్ కలర్‌లో రాజ్‌భవన్


గవర్నర్ జిష్ణుదేవ్‌తో డా.రఘురామ్

హైదరాబాద్ సిటీ: అక్టోబరును అంతర్జాతీయంగా రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా జరుపుకుంటున్న నేపథ్యంలో ఉషా లక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ రఘురామ్ ఆధ్వర్యంలో రాజ్‌భవన్‌ను బుధవారం సాయంత్రం పింక్ కలర్‌లో అలంకరించారు.

పనులను త్వరగా పూర్తి చేయండి

బంజారాహిల్స్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరుతూ జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ బుధవారం జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం అందజేశారు. డివిజన్ పరిధిలోని పద్మాలయ అంబేడ్కర్‌నగర్, రోడ్డు నంబర్ 9 అంబేడ్కర్‌నగర్, సాయిబాబా ఆలయం, పోలీసుస్టేషన్ రోడ్డు శిథిలావస్థకు చేరుకున్నాయని.. ఈ పనులకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధమైనట్లు వివరించారు. కొన్ని బస్తీలలో ప్రస్తుతం జరుగుతున్న పనులను సైతం త్వరగా పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆలయాల నిర్వహణపై ప్రభుత్వాల జోక్యం ఎందుకు?

- చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్

పంజాగుట్ట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బోర్డు అధికారాల మీద, వ్యవహారాల మీద జాయింట్ పార్లమెంటరీ సంఘం చర్చించేందుకు అనుమతించని వారు దేవాదాయ చట్టాలపై, హిందూ ఆలయాల నిర్వహణపై ప్రభుత్వాల జోక్యం గురించి ఎందుకు మౌనం వహిస్తున్నారని చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు డాక్టర్ రంగరాజన్ ప్రశ్నించారు. జాగృతి వారపత్రిక వెలువరించిన దీపావళి ప్రత్యేక సంచిక 'దేశమే దేవాలయం'ను ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, సంపాదకులు డాక్టర్ గోపరాజు నారాయణరావు, సీనియర్ పాత్రికేయుడు వల్లీశ్వర్‌లతో కలిసి బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆవిష్కరించారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. అన్నసత్రం, గ్రంథాలయం, విద్యాలయం, వైద్యాలయం, కళావేదిక, చర్చావేదిక, ఆధ్యాత్మిక కేంద్రాల కలయికే దేవాలయమన్నారు.

'కులగణనలో విశ్వకర్మ పేరే చెప్పాలి'

పంజాగుట్ట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): నవంబరు 6 నుంచి కులగణన జరగనున్న నేపథ్యంలో విశ్వబ్రాహ్మణులు తమ కులాన్ని విశ్వకర్మ అనే చెప్పాలని రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి సూచించారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.



మనీలాండరింగ్ పేరుతో రూ.4.21 లక్షలు కాజేశారు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మనీ లాండరింగ్ కేసులు నమోదయ్యాయని, ఏ క్షణంలోనైనా ముంబై పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉందని వృద్ధురాలిని బెదిరించిన సైబర్ నేరగాళ్లు రూ.4.21 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగిని(67)కి ఓ వ్యక్తి ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నానని చెప్పాడు. సీబీఐ అధికారులు మాట్లాడతారంటూ మరో వ్యకితో వాట్సప్ వీడియో కాల్ మాట్లాడించాడు. ఆమె బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో విదేశాలకు డబ్బు తరలిందని.. కేసులు నమోదయ్యాయని బెదిరించి డిజిటల్ అరెస్టు పేరుతో ఇంటి నుంచి బయటకు వెళ్లొద్దని హెచ్చరించారు. కేసులతో సంబంధం లేకపోతే డబ్బు తిరిగి ఇస్తామంటూ రూ.4,21,357 వారి ఖాతాకు బదిలీ చేయించుకున్నారు. కాసేపటి తర్వాత మోసపోయానని గ్రహించి సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

నగల దుకాణంలో ఉంగరం చోరీ చేసిన వ్యక్తి అరెస్ట్

పంజాగుట్ట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): బంగారు నగల దుకాణంలో సిబ్బంది దృష్టి మళ్లించి ఉంగరం చోరీ చేసిన ఘటనలో నిందితుడితో పాటు రిసీవర్‌ను పంజాగుట్ట పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బొడుప్పల్ టెలిఫోన్ కాలనీకి చెందిన జి.శ్రీసాయి తేజ(27) 15 రోజుల క్రితం అమీర్‌పేట లాల్‌బంగ్లా ప్రాంతంలోని శ్రీవెంకటేశ్వర జ్యూవెల్లర్స్‌కు బంగారం కొనేందుకు వచ్చాడు. సిబ్బంది ఉంగరాలు చూపిస్తుండగా వారి దృష్టి మళ్లించి 5.5 గ్రాముల బరువున్న ఉంగరాన్ని దొంగిలించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఒక ఉంగరం కనిపించకపోవడంతో సీసీ కెమెరాలను పరిశీలించి శ్రీసాయి తేజ దొంగిలించినట్లు గుర్తించారు. దుకాణం నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు శ్రీసాయితేజతో పాటు అతడి వద్ద ఉంగరాన్ని కొనుగోలు చేసిన పాన్ బ్రోకర్ అరుణ్ శర్మను అరెస్టు చేశారు.

అర్ధరాత్రి రోడ్డుపై గొడవపడుతున్న వారిపై కేసు

యూసుఫ్‌గూడ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): అర్ధరాత్రి రోడ్డుపై గొడవపడుతున్న ఇరువర్గాలను అదుపులోకి తీసుకున్న మధురానగర్ పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. యూసుఫ్‌గూడ బస్తీకి చెందిన పల్లె ప్రభాకర్, పల్లె మంజుల, బాల మురళీకృష్ణ, బాలరాజు ఒక వర్గంగా.. అదే ప్రాంతానికి చెందిన పల్లె భరత్‌రాజ్, పల్లె పవన్‌కుమార్, ముషీరాబాద్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ సయ్యద్, బండ్లగూడ హఫీజ్ బాబానగర్‌కు చెందిన మహ్మద్ రహ్మత్ జిలానీ మరో వర్గంగా ఏర్పడి యూసుఫ్‌గూడ బస్తీలో 29వ తేదీ అర్ధరాత్రి గొడవ పడుతుండగా పెట్రోలింగ్ సిబ్బంది వారిని అడ్డుకుని స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా కేసు నమోదు చేశారు.

కేబీఆర్ పార్కులో పేకాట

బంజారాహిల్స్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): కేబీఆర్ పార్కులోని ఓపెన్ జిమ్ ప్రాంతంలో పేకాట ఆడుతున్న ఆరుగురిని అటవీశాఖ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారికి చెందిన ఒక వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే పార్కులో సరైన పర్యవేక్షణ లేకపోవడంతోనే ఇలాంటి కార్యకలాపాలు సాగుతున్నాయని వాకర్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పెళ్లి పేరిట నమ్మించి.. వివాహితతో సంబంధం

● ఆమె కుమార్తెపై అసభ్య ప్రవర్తన, ఇంట్లో చోరీ

బంజారాహిల్స్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): భార్యాభర్తల మధ్య మనస్పర్థలు సృష్టించాడు.. ఆపై ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరక సంబంధం పెట్టుకోవడమే కాకుండా ఆమె కుమార్తె అయిన మైనర్‌తో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఖమ్మానికి చెందిన ఓ మహిళ భర్త, కుమార్తెతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చింది. అనంతరం అస్లాం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అస్లాం.. ఆ మహిళ, ఆమె భర్త మధ్య చిచ్చు పెట్టి మనస్పర్థలు సృష్టించి దూరం ఉండేలా చేశాడు. అనంతరం పెళ్లి చేసుకుంటానని మహిళతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. పెళ్లి చేసుకోకపోగా మహిళ కష్టపడి తెచ్చే డబ్బును తన విలాసాలకు వాడేవాడు. అంతే కాకుండా ఆమె మైనర్ కుమార్తెతో పలుమార్లు అసభ్యరంగా ప్రవర్తించాడు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించాడు. ఇటీవలే ఇంట్లో ఉన్న రెండు తులాల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి తీసుకొని తనఖా పెట్టి వచ్చిన డబ్బుతో జల్సా చేసుకున్నాడు. ఇదేమని ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ముఖం చాటేశాడు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.











లష్కర్‌కు దీపావళి శోభ

కళకళలాడిన మార్కెట్లు

సికింద్రాబాద్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): లష్కర్‌కు దీపావళి శోభ సంతరించుకోవడంతో మార్కెట్లన్నీ కళకళలాడాయి. పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకునేందుకు ప్రజలు సమాయత్తమయ్యారు. పూజా సామగ్రి మొదలు టపాసుల వరకు వివిధ రకాల సామగ్రి కొనేందుకు తరలిరావడంతో లష్కర్ వీధులు సందడిగా మారాయి. మోండా మార్కెట్, పూల మార్కెట్, టపాసుల దుకాణాలు, మిఠాయిల దుకాణాలు, వస్త్రదుకాణాలతో రద్దీగా మారాయి. మరో వైపు దీపావళి పండుగను పురస్కరించుకుని వర్తక, వాణిజ్య సంస్థలు, దుకాణాలు సిరీస్ లైట్లు ఏర్పాటు చేయడంతో దేదీప్యమానంగా వెలుగులు జిమ్మాయి.


మిఠాయిల దుకాణంలో సందడి


టపాసుల దుకాణంలో రద్దీ


పూల దుకాణం వద్ద రద్దీ


బొమ్మల కొలువు కోసం బొమ్మలు కొనుగోలు చేస్తున్న మహిళలు

ఘనంగా లక్ష్మీ కుబేర వ్రతం

రాంగోపాల్‌పేట్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : భక్తి శ్రద్ధల నడుమ బుధవారం లక్ష్మీ కుబేర వ్రతం ఘనంగా జరిగింది. ప్రతి సంవత్సరం దీపావళి ముందు ధన త్రయోదశి నాడు సికింద్రాబాద్ జవహర్‌నగర్ కాలనీలోని రామాలయంలో నిర్వహించే లక్ష్మీ కుబేర వ్రతంలో పాల్గొనడానికి జంటనగరాల నుంచి వచ్చే మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారు. ఈ వ్రత ంలో పాల్గొన్న రాంగోపాల్‌పేట్ కార్పొరేటర్ చీర సుచిత్ర శ్రీకాంత్ మాట్లాడుతూ... ధన త్రయోదశి నాడు నిర్వహించే ఈ వ్రతం వల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయని భక్తుల నమ్మకమన్నారు.


పూజలో పాల్గొన్న కార్పొరేటర్ చీర సుచిత్ర





అధికారం పోగానే పద్మారావుకు ప్రొటోకాల్ గుర్తుకొచ్చిందా?

సికింద్రాబాద్, అక్టోబరు 30, ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకు రాని ప్రొటోకాల్ అంశం ప్రస్తుతం సికింద్రాబాద్ శాసనసభ్యుడు టి.పద్మారావుగౌడ్‌కు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని సికింద్రాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జలంధర్ రెడ్డి అన్నారు. బుధవారం సీతాఫల్‌మండిలో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో జరిగిన అధికారిక కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్లకు సైతం అన్యాయం జరిగిన విషయాన్ని పద్మారావు మరిచిపోయినట్టున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాల్లో కార్పొరేటర్లను వెనక్కి నెట్టి, పద్మారావు తనయులను ముందు వరసలో కూర్చోపెట్టిన విషయం ప్రజలందరికీ గుర్తుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎక్కడా కూడా ప్రొటోకాల్‌కు భంగం కలిగించలేదని జలంధర్ రెడ్డి పేర్కొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు జలంధర్‌రెడ్డి, తదితరులు



నిమ్స్‌లో పలువురి ఉద్యోగ విరమణ


నిమ్స్‌లో పదవీ విరమణ పొందిన ఉద్యోగులతో డీన్ తదితరులు

సనత్‌నగర్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): నిమ్స్ ఆస్పత్రిలో ఉద్యోగం చేస్తున్న పలువురు ఉద్యోగులు బుధవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆసుపత్రి మొదటి అంతస్థులోని లెర్నింగ్ సెంటర్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి డీన్ లిజా రాజశేఖర్ వారిని సత్కరించి, వారు ఆసుపత్రికి అందించిన సేవల్ని కొనియాడారు.

పదవీ విరమణ పొందుతున్న వారిలో ఎస్.హితశ్రీ రెడ్డి డైటీషన్, అంజనేయులు మెడికల్ రికార్డు టెక్నీషియన్, గౌరీ కుమారి, నిర్మల, నర్సింగ్ ఆఫీసర్ ఉన్నారు.

ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్, లైసీనింగ్ ఆఫీసర్ ఏ.రాంబాబు, రాజ్ కుమార్ శ్రీనివాసులు,నర్సింగ్ యూనియన్ నుండి విజయకుమారి, వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని పదవీ విరమణ చేస్తున్న తోటి ఉద్యోగులను ఘనంగా సన్మానించారు.



మాణికేశ్వర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ

తార్నాక, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : మాణికేశ్వర్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆ సభ్యులు బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జి.కుమార్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా ఏ.మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శిగా జి.అంజనేయులు, సంయుక్త కార్యదర్శిగా జి. హరి, కోశాధికారిగా పి.శ్రీనివాస్, ఆర్గనైజర్‌గా ఎస్. వెంకటేశ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బి.అరుణ్‌కుమార్ ఎన్నికయ్యారు. అనంతరం మాణికేశ్వర్ నగర్‌లోని సెవెన్ టెంపుల్స్ దేవాలయంలో సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బోదాసు నర్సింహ్మ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


మాణికేశ్వర్‌నగర్ సెవెన్ టెంపుల్స్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అసోసియేషన్ సభ్యులు






జయలలితకు ఆత్మీయ వీడ్కోలు పలుకుతున్న తోటి ఉద్యోగులు

పాఠశాలలో దీపావళి వేడుకలు

పద్మారావునగర్, అక్టోబరు 30, (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి కృష్ణానగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ పాఠశాలలో బుధవారం దీపావళి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌కేజీ, యూకేజీ చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో కార్యక్రమానికి హాజరయ్యారు. పాఠశాలలో చిన్నారుల కోసం అందంగా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు.


దీపావళి వేడుకలలో చిన్నారులు

రైల్వేలో 46 మంది ఉద్యోగ విరమణ

చిలకలగూడ, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్‌లో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న 46 మంది ఉద్యోగులు గురువారం పదవీ విరమణ చేశారు. హెడ్ క్వార్టర్స్ సికింద్రాబాద్, హైదరాబాద్ డివిజన్లతో పాటు లాలాగూడ వర్క్‌షాపులో వీరు పనిచేశారు. పదవీవిరమణ చేసిన ఉద్యోగులకు వీడ్కోలు పలుకుతూ సికింద్రాబాద్‌లోని రైల్వే కార్యాలయాలు కోలాహలంగా మారాయి. రిటైరయిన వారికి రావలసిన బకాయిలు వారి బాంక్ ఖాతాల్లో జమచేస్తూ వచ్చే పెన్షన్ పత్రాలను అందజేశారు.



రైల్వే స్టేషన్ స్టాళ్లలో ఫుల్ స్టాక్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి) : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులకు అనుకూలంగా ఉండేందుకు ప్లాట్ ఫాంపై ఉన్న అన్ని స్టాళ్లలో ఫుల్‌స్టాక్ ఉందని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌ఓ అధికారి శ్రీధర్ బుధవారం రైల్వే స్టేషన్‌లోని వీఐపీ లాంచ్‌లో మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా సీపీఆర్‌ఓ మాట్లాడుతూ.. దీపావళి రద్దీ కారణంగా ఒక వైపు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడమే గాకుండా 850 ప్రత్యేక రైలు సర్వీసులు నడుస్తున్నాయన్నారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఏ.హెచ్ వీలర్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజర్ అనీష్ సంతోష్ బడోరియాతో పాటు మిగతా కంపెనీలకు చెందిన స్టాళ్లలో ఫుల్‌స్టాక్ ఉందని తెలిపారు.


సనత్‌నగర్ శాసనసభ్యుడు తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి బుధవారం దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్న లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధులు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, బాలరాజ్ యాదవ్, కృష్ణగౌడ్, బాబూరావు, శైలేందర్ తదితరులు -(సికింద్రాబాద్,ఆంధ్రజ్యోతి)




దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతశోభన్ రెడ్డి దంపతులు బుధవారం చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. - తార్నాక, ఆంధ్రజ్యోతి


సీతాఫల్‌మండికి చెందిన రాజేశ్వరి, బౌద్ధనగర్‌కు చెందిన మహ్మద్ అన్సారీలు అనారోగ్యానికి గురికావడంతో వారికి రూ.5 లక్షల విలువచేసే ఎల్‌ఓసీ పత్రాలను బుధవారం సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ అందచేశారు. - (సికింద్రాబాద్,ఆంధ్రజ్యోతి)




దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారిపై టపాసుల విక్రయాలు


కొత్తపేటలో పూల అమ్మకాలు


ఫిల్మ్‌నగర్‌లో రావణదహనం చేస్తున్న దృశ్యం


బేగంబజార్‌లోని హోల్‌సేల్ దుకాణంలో రద్దీ



పండుగ సందడి

దీపావళి నేపథ్యంలో మార్కెట్లు బుధవారం సందడిగా కనిపించాయి. టపాసుల దుకాణాల్లో అమ్మకాలు జోరందుకున్నాయి. మరోవైపు పూల దుకాణాలు కూడా కళకళలాడాయి. గురువారం పండుగకు కావాల్సిన కొనుగోళ్లలో నగరవాసులు బిజీబిజీగా గడిపారు.

- ఫొటోలు : ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్లు


పింక్ రంగులో రాజ్‌భవన్, గవర్నర్‌ను కలిసిన డాక్టర్ పి.రఘురామ్ తదితరులు

పింక్ రంగులో రాజ్‌భవన్

● రొమ్ము క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలను గవర్నర్‌కు వివరించిన డాక్టర్ రఘురామ్

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయంగా రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంగా అక్టోబరును జరుపుకుంటున్న నేపథ్యంలో రాజ్‌భవన్‌ను బుధవారం పింక్ రంగులో అలంకరించారు. ఉషాలక్ష్మి బ్రెస్ట్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని 2020 నుంచి ఏటా నిర్వహిస్తోంది. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీఈఓ డాక్టర్ పి. రఘురామ్ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసి రొమ్ము క్యాన్సర్‌పై చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. రొమ్ము క్యాన్సర్‌ను గుర్తించడం, మహిళల్లో ధైర్యం, నమ్మకం, సంకల్పం సందేశాన్ని వ్యాప్తి చేయడం ఈ కార్యక్రమం లక్ష్యమని డాక్టర్ రఘురామ్ తెలిపారు.

పని ప్రదేశాలను మారుస్తున్న ఏఐ

● ఈ ఏడాది ఈ తరహా ఉద్యోగాల్లో చేరిన 10 శాతం మంది

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): గతంలో ఎన్నడూ వినని, వస్తాయని కలలో కూడా ఊహించని ఉద్యోగాలెన్నో ఇప్పుడు కనిపిస్తున్నాయి అని అంటోంది లింక్డ్‌ఇన్ అధ్యయనం. 'వర్క్‌చేంజ్ స్నాప్‌షాట్' అంటూ ఆ సంస్థ ఓ అధ్యయనం విడుదల చేసింది. 14 ఏళ్ల క్రితం సస్టెయినబిలిటీ మేనేజర్, ఏఐ ఇంజనీర్, డాటా సైంటిస్ట్, సోషల్ మీడియా మేనేజర్, కస్టమర్ సక్సెస్ మేనేజర్ వంటి విధులను మీరెప్పుడూ విని ఉండకపోవచ్చు. కానీ ఈ ఏడాదిలో 10 శాతం మంది ఈ తరహా హోదాలతో విధుల్లో చేరారని, కొత్త సాంకేతికతల ఆవిర్భావం, పర్యావరణ పరిరక్షణ పై దృష్టి కేంద్రీకరించడం పెరిగిందని ఈ అధ్యయనం వెల్లడించింది. మునుపెన్నడూ లేని రీతిలో పని ప్రదేశాలను ఏఐ మారుస్తుందని లింక్డ్‌ఇన్ టాలెంట్ సొల్యూషన్స్ ఇండియా హెడ్ రుచి ఆనంద్ తెలిపారు. ఇటీవలి కాలంలో అధిక శాతం సంస్థలు తమ ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధితో పాటు ఏఐ పై గణనీయంగా పెట్టుబడులు పెడుతున్నాయన్నారు.

పతంగులు ఎగురవేస్తుండగా విద్యుదాఘాతం

● ఇద్దరు చిన్నారులకు గాయాలు

జీడిమెట్ల, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతానికి గురైన ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. అంబేడ్కర్ నగర్‌కు చెందిన ఆదిల్(8), ఆదాం(7) స్నేహితులు.

బుధవారం సాయంత్రం స్థానికంగా ఉన్న బస్తీదవాఖానా భవనం పైకి ఎక్కి పతంగులు ఎగురవేస్తున్నారు. పక్కన ఉన్న విద్యుత్ తీగలు వారికి తగలడంతో ముఖం, భుజం, చేతి వేళ్లు కొంతమేర కాలిపోయాయి. గమనించిన స్థానికులు గాయపడిన ఇద్దరినీ ఆస్పత్రికి తరలించారు. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పకుండా గోప్యంగా ఉంచారు. జగద్గిరిగుట్ట పోలీసులు దీనిపై విచారిస్తున్నారు.

మనీలాండరింగ్ కేసులు నమోదయ్యాయంటూ..

వృద్ధురాలిని బెదిరించి రూ.4.21 లక్షలు కాజేత

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): మనీలాండరింగ్ కేసులు నమోదయ్యాయని, ఏ క్షణంలోనైనా ముంబై పోలీసులు అరెస్ట్ చేసే అవకాశం ఉందని సైబర్ నేరగాళ్లు వృద్ధురాలిని బెదిరించి రూ.4.21 లక్షలు కాజేశారు. నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగిని(67)కి ఓ వ్యక్తి ట్రాయ్ నుంచి ఫోన్ చేస్తున్నానని చెప్పాడు. సీబీఐ అధికారులు మాట్లాడతారంటూ మరో వ్యకితో వాట్సాప్ వీడియో కాల్ మాట్లాడించాడు. ఆమె బ్యాంకు ఖాతాల నుంచి పెద్ద మొత్తంలో విదేశాలకు డబ్బు తరలిందని.. కేసులు నమోదయ్యాయని బెదిరించి డిజిటల్ అరెస్ట్ పేరుతో ఇంటి నుంచి బయటకు వెళ్లొద్దని హెచ్చరించారు.

కేసులతో సంబంధం లేకపోతే డబ్బు తిరిగి ఇస్తామంటూ రూ.4,21,357 వారి ఖాతాకు బదిలీ చేయించుకున్నారు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కొత్త క్రెడిట్ కార్డు ఇస్తామని మోసం

విశ్రాంత ఉద్యోగి ఖాతాలో రూ. 2.19 లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎక్కువ లిమిట్‌తో కొత్త క్రెడిట్ కార్డు ఇస్తామని బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు విశ్రాంత ఉద్యోగి నుంచి రూ. 2.19 లక్షలు కాజేశారు. పోలీసుల కథనం ప్రకారం.. నగరానికి చెందిన విశ్రాంత ఉద్యోగికి కెనరా బ్యాంక్ నుంచి మాట్లాడుతున్నానని గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేశాడు. ఎలాంటి చార్జీలు లేకుండా రూ. 5లక్షల లిమిట్‌తో క్రెడిట్ కార్డు ఆఫర్ చేస్తున్నామని నమ్మించారు. బాధితుడు అంగీకరించడంతో వెరిఫికేషన్ కోసమని లింక్ పంపించాడు. అతడితో దానిని డౌన్‌లోడ్ చేయించి, అందులో వివరాలు నమోదు చేయించారు. కేవైసీ అప్‌డేట్ కోసమని బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు నంబర్, సీవీవీ వివరాలు నమోదు చేయించారు. మరుసటి రోజు ఉదయం వరకు క్రెడిట్ కార్డు అప్‌డేట్ అవుతుందని, కార్డ్‌లెస్ పేమెంట్స్‌కు వినియోగించుకోవచ్చని నమ్మించాడు. మరుసటి రోజు అతను ఫోన్‌ను చెక్ చేసుకోగా, బ్యాంకు ఖాతాలో ఉన్న రూ.2,19,226 డెబిట్ అయ్యాయి. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెళ్లి పేరిట నమ్మించి.. వివాహితతో సంబంధం

● ఆమె కుమార్తెపై అసభ్య ప్రవర్తన, ఇంట్లో చోరీ

● బాధితురాలి ఫిర్యాదు.. నిందితుడిపై కేసు నమోదు

బంజారాహిల్స్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): భార్యాభర్తల మధ్య మనస్పర్థలు సృష్టించాడు.. ఆపై ఆమెను పెళ్లి చేసుకుంటానని నమ్మించి, శారీరక సంబంధం పెట్టుకోవడమే కాకుండా ఆమె కుమార్తె అయిన మైనర్‌తో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఖమ్మానికి చెందిన ఓ మహిళ భర్త, కుమార్తెతో కలిసి బతుకుదెరువు కోసం నగరానికి వచ్చింది. అనంతరం అస్లాం అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అస్లాం.. ఆ మహిళ, ఆమె భర్త మధ్య చిచ్చు పెట్టి మనస్పర్థలు సృష్టించి దూరం ఉండేలా చేశాడు. పెళ్లి చేసుకుంటానని మహిళతో శారీరక సంబంధం పెట్టుకున్నాడు. పెళ్లి చేసుకోకపోగా మహిళ కష్టపడి తెచ్చే డబ్బును తన విలాసాలకు వాడేవాడు. అంతే కాకుండా ఆమె మైనర్ కుమార్తెతో పలుమార్లు అసభ్యరంగా ప్రవర్తించాడు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించాడు. ఇటీవలే ఇంట్లో ఉన్న రెండు తులాల బంగారు ఆభరణాలు, 15 తులాల వెండి తీసుకొని తనఖా పెట్టి వచ్చిన డబ్బుతో జల్సా చేసుకున్నాడు. ఇదేమని ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా ముఖం చాటేశాడు. దీంతో బాధితురాలు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో వ్యక్తికి జీవిత ఖైదు

బోయిన్‌పల్లి, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): అత్యాచార కేసులో ఓ వ్యక్తికి న్యాయస్థానం జీవిత ఖైదు శిక్ష విధించింది. బోయిన్‌పల్లి ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. సికింద్రాబాద్ సింధు కాలనీలో నివసిస్తున్న బొంగుల సాయిలు(54) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఇతడికి బోయిన్‌పల్లి ఆర్యసమాజ్ ప్రాంతంలో ఉంటున్న ఓ వ్యక్తితో పరిచయం అయింది. ఇద్దరూ స్నేహితులు కావడంతో కలిసి పనిచేస్తున్నారు. అప్పుడప్పుడు తండ్రి వద్దకు వస్తున్న అతడి చిన్న కుమార్తెపై సాయిలు కన్ను పడింది. బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. పలుమార్లు అత్యాచారం చేశాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. బాలికకు కడుపు నొప్పి రావడంతో కుటుంబ సభ్యులకు చెప్పింది. ఆస్పత్రికి తీసుకెళ్లి పరీక్ష చేయించగా మూడు నెలల గర్భవతి అని తేలింది. బాలికను తల్లిదండ్రులు అడగగా జరిగిన విషయం చెప్పింది. దీంతో సాయిలుపై 2020లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. బుధవారం కేసును విచారించిన నాంపల్లి 12వ మెట్రోపాలిటన్ న్యాయస్థానం న్యాయమూర్తి నిందితుడికి జీవిత ఖైదు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారని ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

ఎంఎంటీఎస్ రైలు ఢీకొని వ్యక్తి మృతి

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): ఎంఎంటీఎస్ రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి ప్రాంతానికి చెందిన జిన్న నరేష్(38) స్నేహితుడు వెంకటేష్‌తో కలిసి బుధవారం అమ్ముగూడ డి-లైన్ సమీపంలో సెల్‌ఫోన్ మాట్లాడుతూ వెళ్తున్నాడు. లింగంపల్లి-ఘట్‌కేసర్ వైపు వెళ్తుండగా ఇద్దరినీ ఎంఎంటీఎస్ రైలు ఢీకొట్టింది. నరేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన వెంకటేష్‌ను స్థానికులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైలు నుంచి జారిపడి ప్రయాణికుడు..

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): రైలు నుంచి జారిపడి ఓ ప్రయాణికుడు మృతి చెందాడు. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో గుర్తుతెలియని వ్యక్తి (45) ప్రయాణిస్తున్నాడు. డోర్ వద్ద నిబడిన అతడు ప్రమాదవశాత్తు మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో రైలు నుంచి కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి శరీరంపై ఆరెంజ్ రంగు టీ షర్ట్, నీలం రంగు జీన్ ప్యాంట్ ఉన్నాయని తెలిపారు.

గృహహింస బాధిత మహిళలకు అండగా మహిళా భద్రతా విభాగం


శిఖాగోయల్

హైదరాబాద్, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): గృహహింస బాధిత మహిళలకు మహిళా భద్రతా విభాగం అండగా ఉండి అవసరమైన న్యాయ సహాయం అందిస్తుందని మహిళా భద్రతా విభాగం చీఫ్ శిఖాగోయల్ తెలిపారు. అక్టోబరును ప్రపంచ వ్యాప్తంగా గృహహింస అవగాహన మాసంగా పాటిస్తారని, అందులో భాగంగా రాష్ట్రంలో గృహహింసను నివారించేందుకు అవగాహనా కార్యక్రమాలు చేపట్టామన్నారు. అంబర్‌పేట, ఎల్బీనగర్, శంషాబాద్ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో 100 మందికి పైగా గృహహింస కేసు బాధితులు పాల్గొని తమ బాధలు పంచుకున్నారన్నారు. గృహహింస కారణంగా ఆత్మహత్యాయత్నానికి పాల్పడి ప్రాణాలతో బయటపడ్డ 25 మంది తమ సమస్యలు, వాటి నుంచి ఎలా బయటపడి ఇప్పుడు ధైర్యంగా ఉంటున్నామన్నది వివరించారన్నారు. గృహహింసపై విస్తృత అవగాహన కల్పించడంతో బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారని శిఖాగోయల్ తెలిపారు. సెప్టెంబరులో రాష్ట్ర వ్యాప్తంగా 1,408 ఫిర్యాదులు వచ్చాయని, అందులో 286 ఎఫ్ఐఆర్‌లు నమోదైనట్టు తెలిపారు. విదేశాల్లో ఉండే వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎన్ఆర్ఐ సెల్‌కు 460 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో 152 కేసులను చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించామని ఆమె చెప్పారు. గృహ హింసకు సంబంధించి బాధితులు 040-4963 8510కు లేదా 70932 75068 నంబర్లలో సంప్రదించాలని శిఖాగోయల్ ఒక ప్రకటనలో తెలిపారు.


జీహెచ్ఎంసీలో లక్ష్మీపూజ

దీపావళి నేపథ్యంలో బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆర్థిక విభాగం ట్రెజరీలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతారెడ్డి లక్ష్మీ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అధికారులు, ఉద్యోగులు, నగర ప్రజలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు.

- హైదరాబాద్ సిటీ, ఆంధ్రజ్యోతి

ఆలయాల నిర్వహణపై ప్రభుత్వాల జోక్యం ఎందుకు?

● చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్

పంజాగుట్ట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బోర్డు అధికారాలు, వ్యవహారాలపై జాయింట్ పార్లమెంటరీ సంఘం చర్చించేందుకు అనుమతించని వారు దేవాదాయ చట్టాలపై, హిందూ ఆలయాల నిర్వహణపై ప్రభుత్వాల జోక్యం గురించి ఎందుకు మౌనం వహిస్తున్నారని చిలుకూరు బాలాజీ దేవస్థానం ప్రధాన అర్చకులు డాక్టర్ రంగరాజన్ ప్రశ్నించారు.


దీపావళి ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న డాక్టర్ రంగరాజన్, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డాక్టర్ గోపరాజు నారాయణరావు, వల్లీశ్వర్

జాగృతి వారపత్రిక వెలువరించిన దీపావళి ప్రత్యేక సంచిక 'దేశమే దేవాలయం'ను ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, సంపాదకులు డాక్టర్ గోపరాజు నారాయణరావు, సీనియర్ పాత్రికేయుడు వల్లీశ్వర్‌లతో కలిసి బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బుధవారం ఆవిష్కరించారు. ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. అన్నసత్రం, గ్రంథాలయం, విద్యాలయం, వైద్యాలయం, కళావేదిక, చర్చావేదిక, ఆధ్యాత్మిక కేంద్రాల కలయికే దేవాలయమన్నారు.

ట్రై కమిషనరేట్లలో 23 మంది ఉద్యోగ విరమణ

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో బుధవారం 15 మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేశారు. వారిని సీపీ సీవీ ఆనంద్ సత్కరించి వీడ్కోలు పలికారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీపీ మాట్లడుతూ.. ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని అన్నారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ అడ్మిన్. పరిమళ హానా నూతన్, చీఫ్ అడ్మిన్ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు ఎన్. శంకర్ రెడ్డి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.


సైబరాబాద్ కమిషనరేట్‌లో ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులతో సీపీ అవినాష్ మహంతి

సైబరాబాద్ పరిధిలో..

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ విరమణ చేసిన ఐదుగురు ఉద్యోగులను సీపీ అవినాష్ మహంతి సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో జాయింట్ సీపీ జోయల్ డేవిస్, డీసీపీ ప్రసాద్, రవి చంద్రన్ రెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

రాచకొండలో..

రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో ఉద్యోగ విరమణ చేసిన స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్‌స్పెక్టర్ యం.నవీన్, కంట్రోల్ రూం సబ్ ఇన్‌స్పెక్టర్ రంగారెడ్డి, ఇబ్రహీంపట్నం సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణారెడ్డిని సీపీ సుధీర్ బాబు సన్మానించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీలు పి.ఇందిర, అరవింద్ బాబు, ఏసీపీ శ్రీధర్ రెడ్డి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సీహెచ్ భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోకిరీల భరతం పడుతున్న షీటీమ్స్

● 15 రోజుల్లో 71 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాలతోపాటు ఆన్‌లైన్‌లో మహిళలను వేధిస్తున్నవారిని వదిలిపెట్టే ప్రసక్తిలేదని రాచకొండ ఉమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ టి. ఉషావిశ్వనాథ్ అన్నారు. ఈ నెలలో గడిచిన 15 రోజుల్లో మహిళలను వేధిస్తున్న 71 మందిని షీటీమ్స్ అదుపులోకి తీసుకుందని తెలిపారు. వారిలో 8 మందిపై క్రిమినల్ కేసులు, ఆరుగురిపై పెట్టీ కేసులు నమోదు చేసి, మిగతావారికి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. మహిళతో ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడుతూ, కుమార్తెలను దూషిస్తూ మానసికంగా వేధిస్తున్న వ్యక్తిపై వనస్థలిపురం షీటీమ్స్ క్రిమినల్ కేసు నమోదు చేసింది. యువతిని వేధించడంతో బాధితురాలి ఫిర్యాదు మేరకు గతంలో ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేశారు. ఆమె అమెరికా వెళ్లినా వేధిస్తుండటం, తల్లిదండ్రులపై దాడులు చేస్తామని బెదిరిస్తున్న నిందితుడిని ఇబ్రహీంపట్నం పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.

ఎదురింట్లో ఉంటున్న మహిళను అసభ్యకరమైన సైగలు చేస్తూ తొంగిచూస్తూ వేధిస్తున్న వ్యక్తిపై మల్కాజిగిరి షీటీమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. బస్టాండ్‌లు, మార్కెట్ తదితర బహిరంగ ప్రదేశాల్లో మహిళలను వేధిస్తున్న పోకిరీలను అదుపులోకి తీసుకొని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.


సమావేశంలో అభివాదం చేస్తున్న రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం ప్రతినిధులు

కులగణనలో విశ్వకర్మ పేరే చెప్పాలి

పంజాగుట్ట, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): నవంబరు 6 నుంచి కులగణన జరగనున్న నేపథ్యంలో విశ్వబ్రాహ్మణులు తమ కులాన్ని విశ్వకర్మ అనే చెప్పాలని రాష్ట్ర విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి సూచించారు. బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

చెరువులకు పూర్వ వైభవం

● పునరుద్ధరణపై హైడ్రా దృష్టి

హైదరాబాద్ సిటీ, అక్టోబరు 30 (ఆంధ్రజ్యోతి): చెరువుల పునరుద్ధరణపై హైడ్రా దృష్టి సారించింది. ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని ఖాజాగూడ తౌటోనికుంటను కమిషనర్ ఏవీ రంగనాథ్ బుధవారం పరిశీలించారు. చెరువు పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై రెవెన్యూ, ఇరిగేషన్, జీహెచ్ఎంసీ అధికారులతో చర్చించారు. చెరువులోకి వరద నీరు వచ్చే ప్రాంతాలను పరిశీలించారు. మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ ఖాళీ స్థలంలో వర్షపు నీరు నిలుస్తుండడంతో అపార్ట్‌మెంట్ సెల్లార్లలోకి చేరుతోందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఆ నీరు తౌటోనికుంటలోకి చేరితే ముంపు సమస్య తీరుతుందని స్థానికులు రంగనాథ్ దృష్టికి తీసుకెళ్లారు. ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు చెరువులోకి వెళ్లేలా చర్యలు తీసుకోవడంతోపాటు తౌటోనికుంట నుంచి దిగువన ఉన్న భగీరథమ్మ చెరువులోకి నీరు చేరేలా కాల్వను పునరుద్ధరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరిగిన చెరువుల పునరుద్ధరణ చేపట్టనున్నట్టు రంగనాథ్ తెలిపారు. పైలట్ ప్రాజెక్టుగా కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి పరిధుల్లోని ఐదు చెరువుల గొలుసుకట్టు వ్యవస్థను పునరుద్ధరించనున్నట్టు చెప్పారు. చెరువుల్లో ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన హైడ్రా.. హైకోర్టు ఆదేశాలు, ఇతరత్రా కారణాలతో ఆచితూచి వ్యవహరిస్తోంది.


అధికారులతో చర్చిస్తున్న ఏవీ రంగనాథ్